అడల్ట్స్ ఓన్లీ!

# అనుభవం

''ఒక్కసారి ఆ అనుభవమెలా వుంటుందో చూడాలని నీకు లేదా?'' మాధవ్ కళ్ళలోకి సూటిగా చూస్తూ అడిగాడు ప్రకాశం.

''ఛ, అసహ్యం కదూ!'' అన్నాడు మాధవ్, మొహం అదోలా పెట్టి.

''అసహ్యమేముంది? చాలా బావుంటుంది తెలుసా? ఆ కాసేపు ఏదో లోకంలో విహరిస్తున్నట్టుంటుంది. కాస్త డబ్బు నీది కాదనుకుంటే కాసేపు ఆ లోకంలో నువ్వూ విహరించవచ్చు'' అన్నాడు ప్రకాశం.

మాధవ్ తల అడ్డంగా తిప్పి, ''మనలాంటి చదువుకునే పిల్లలు అటువంటి చెడ్డపనులు చెయ్యకూడదట-మామయ్య చెప్పాడు. శుభ్రంగా చదువుకుని, పెద్ద ఉద్యోగం చేస్తే పెద్దవాళ్ళే హాయిగా పెళ్ళి జరిపిస్తారట! అంతదాకా అమ్మాయిల గురించి ఆలోచించకూడదట!'' అన్నాడు.

ప్రకాశం నవ్వి, ''మీ మామయ్య కావాలనే నీకలా చెప్పి వుంటాడు. మీ మామయ్యకి కూతురుంది కదా! ఆ అమ్మాయిని నీకిచ్చి పెళ్ళి చెయ్యాలని మీ మామయ్య ప్లాన్. అవునా?'' అన్నాడు తలెగరేసి.


మాధవ్ కళ్లు పెద్దవి చేసి, ''ఈ సంగతి నీకెలా తెలుసు?'' అనడిగాడు.

''నిజంగా తెలీదనుకో, ఊహించాను. నువ్వు పరాయి అమ్మాయిలతో తిరిగితే తన కూతుర్ని పెళ్ళి చేసుకోవని, ఎదురు తిరుగుతావని మీ మామయ్య భయం. అందుకే నీకు లేనిపోని నీతికబుర్లు చెప్పి, నువ్వు సుఖపడకుండా చేస్తున్నాడు. పెద్దవాళ్లు ఎప్పుడూ అలాగే చెపుతారు. మనం బుద్ధిగా విన్నట్టే తలూపి వెంటనే మరచిపోవాలి, అంతే!'' అన్నాడు ప్రకాశం చిద్విలాసంగా.

మాధవ్ ఆలోచనలో పడ్డాడు.

ప్రకాశం, మాధవ్ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నారు. మాధవ్ కన్నా ప్రకాశం రెండు మూడేళ్ళు పెద్దవాడు. ఈ వయసుకి అతను డిగ్రీ పూర్తి చేసివుండాలి. కాని చిన్నతనం నుండి అల్లరి చిల్లరగా తిరుగుతూ అన్ని అవలక్షణాలు, అలవాట్లు నేర్చుకున్నాడు.

పెద్దవాళ్లు చూడకుండా సిగరెట్లు తాగటం, సినిమాలకు వెళ్ళటం, హోటల్లోపడి తినటం, అమ్మాయిల దగ్గరకు వెళ్ళి అనుభవాలు పంచుకోవడం- ఇవన్నీ ప్రకాశం టెన్త్‌క్లాసుకొచ్చేసరికి బాగా నేర్చుకున్నాడు. ఇంటర్ మొదటి సంవత్సరం నుంచి మాధవ్‌తో



పరిచయమయింది. గత సంవత్సరమంతా అతనితో స్నేహాన్ని పెంచుకోవటంతోనే సరిపోయింది.

వేసవి సెలవుల్లో ప్రకాశం మాధవ్ ఇంటికొచ్చి, షైరుకి వెళ్దాం రమ్మంటూ అతన్ని 'పాండవులమెట్ట' వరకు తీసుకువెళ్ళేవాడు-సాయం సమయాల్లో పాండవుల మెట్టకు వెళ్ళే దారిలో రోడ్డు కిరువైపుల వున్న కొన్ని ఇళ్ళ గురించి ప్రకాశం చాలా ఆసక్తికరమైన కథలు చెపుతుండేవాడు.

సాయంత్రం అయిదుగంటల నించే గుమ్మాల దగ్గర నిల్చుని ఆకర్షణీయంగా అలంకరించుకున్న పదహారేళ్ళ వయసు నుంచి ముప్ఫయి ఏళ్ళ వరకు వివిధ వయసుగల ఆడవాళ్ళని చూడమని ప్రకాశం మాధవ్‌ని ప్రేరేపించేవాడు. కాని మాధవ్ పొరపాటున కూడా వాళ్ళను చూసేవాడు కాదు.

ఓసారి ప్రకాశం పోరు పడలేక చూడక చూడక ఓ అమ్మాయి వైపు చూస్తే, ఆమె చిరునవ్వు నవ్వి చిటుక్కున కన్నుకొట్టింది.

అంతే! మాధవ్‌కి భయంతో ఒళ్ళంతా ముచ్చెమట్లు పోశాయి. కాళ్లు వణికాయి. నాలుక పిడారిపోయింది. నడక తడబడింది.

ప్రకాశం అతని అవస్థ చూసి చిన్నగా నవ్వి, ''ఏం, మగాడివి కాదా? ఎందుకలా భయపడి ఛస్తావ్? నేను చూడు, అటూ ఇటూ నిల్చున్న అమ్మాయిలవైపు

చిరునవ్వులు ఎలా చిందిస్తారో! వాళ్ళు నావైపు ఆసక్తిగా చూస్తూ 'టాటా'లు 'బైబై'లు చెప్తారు తెల్సా?'' అన్నాడు.

''నాకా టాటాలు, బైబైలు వద్దు ప్రకాశం, రేపట్నుంచి నేనీ వీధిగుండా రాను. అసలు మెట్టకు పైరు రానే రాను'' అనేశాడు మాధవ్.

''ఛ, ఛ నా పరువు తీసేశావేయ్! నా స్నేహితుడివై ఉండీ నా అలవాట్లను నువ్వు అలవాటు చేసుకోకపోతే ఎలా? అయినా నిన్ను సిగరెట్లు తాగమన్నానా, మందు కొట్టమన్నానా, జస్ట్ ఒక్కసారి అమ్మాయి పొందువల్ల దొరికే సుఖాన్ని రుచి చూడమంటున్నాను - అంతేకదా'' అన్నాడు ప్రకాశం.

మాధవ్ విస్తుపోయి చూశాడు ప్రకాశం వంక.

''ఏమిటీ? అమ్మాయితో సుఖం రుచి చూడాలా? నాకొద్దు బాబూ, ఆ సుఖాలు, ఆ అనుభవాలూను. నన్నిలా వదిలెయ్యి'' అన్నాడు.

ప్రకాశం అప్పటికి శాంతించాడు. కానీ తన ప్రయత్నాన్ని మాత్రం వదిలిపెట్టలేదు. వీలున్నప్పుడల్లా తను ఏ అమ్మాయితో ఎలా సుఖపడిందీ, వాళ్ళు ఎలాంటి కబుర్లు చెబుతారో, ఎలా ఎంజాయ్ చేయవచ్చునో అంతా కథలుకథలుగా చెబుతూ మాధవ్‌లో ఎలాగైతేనేం ఆసక్తిని రేకెత్తించాడు.

దాని పర్యవసానమే ఈనాటి ఈ ముచ్చట!

''పెద్దవాళ్ళకు తెలిస్తే ఎంత అసహ్యంగా వుంటుంది? ఛీ..ఛీ నాకైతే తల కొట్టేసినట్టు వుంటుంది'' అన్నాడు మాధవ్.

A జోక్స్

**కాపలా**

''ఏమిటి రమేష్ బొత్తిగా రావడం మానేశావు?''

''మీ ఆయన ఏదో ఒక వంకతో రోజూ మా యింటికి తగలడుతున్నాడు! మా ఆవిడని కాపలా కాసుకోవలసి వస్తోంది మరి''

★★★

**రెండు చాన్సులు**

''ప్రేమించాక పెళ్ళి మంచిదంటావా? పెళ్ళయ్యాక ప్రేమించడం మంచిది అంటావా?'' రాజు అడిగాడు రాణిని.

''ప్రేమించాకే పెళ్ళి మంచిదంటాను'' ఠక్కున చెప్పింది రాణి.

''అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవ్ రాణీ?''

''ఒకరిని ప్రేమించి, మరొకరిని పెళ్ళి చేసుకుంటే రెండు చాన్సులు చూడచ్చు కదా రాజూ!''

- కె. ఉదయబాబు
(తాడేపల్లిగూడెం)

**ఏమీ లేవు**

''నిన్న నీవు పొరపాటున నీళ్ళు లేని స్విమ్మింగ్ పూల్‌లో దూకినందుకు బాధపడక తెగ సిగ్గు పడుతున్నావెందుకు?''

''స్విమ్మింగ్ పూల్‌లో నీళ్ళు లేనట్టే నా వంటిమీదేమీ లేవు మరి''

- తమ్మిశెట్టి భుజంగరావు (పాలకొల్లు)

అతను మెత్తబడుతున్నట్లు గ్రహించగానే విజృంభించాడు ప్రకాశం.

''ఇలాంటివి పెద్దవాళ్ళకు తెలియజేస్తామా ఏమిటి?

బొమ్మిడి అచ్చారావు

మనం సాయంకాలం కాలేజీ నుంచి రాగానే కాసేపు క్రికెట్ ఆడుకోవడానికి వెళ్తాంకదా. అలా చెప్పి వెళ్ళిపోవడం, కాస్త చీకటి పడగానే అటువైపు షైరుగా వెళ్ళడం, ముందుగానే అనుకున్న ఇంట్లోకి దర్జాగా వెళ్ళిపోవడం, ఇరవై రూపాయలు ఇచ్చేయడం అంతే! తర్వాత వాళ్ళే చూసుకుంటారు'' అన్నాడు ప్రకాశం.

మాధవ్ గుటకలు మింగాడు. చెమట్లుపోసి ఒళ్ళు ఒణికిపోతోంది. తలచుకుంటేనే భయంగా, బెరుగ్గా వుంది. కానీ ఆ అనుభవం చూడాలనే తపన కూడా వాటితో పాటు మనసులో తెలుకొండీలా పైకి లేస్తోంది.

''డబ్బులు నీ దగ్గర లేకపోతే అప్పిస్తాను. తర్వాతెప్పుడో తీర్చుకుందువుగానీ'' భరోసా ఇచ్చాడు ప్రకాశం.

''నాకెందుకో భయంగా వుందోయ్!'' అన్నాడు మాధవ్.

''ఛ... భయమెందుకు? మనం పాండవుల మెట్టకు

## నిద్రమత్తుగా వుంటోందా?

ఎప్పుడూ ఉత్సాహంగా, చలాకీగా వుండేవారు కూడా అప్పుడప్పుడూ డల్‌గా, నిద్రమత్తులో వున్నట్టుగా ఫీలవుతుంటారు. ఇలా నిద్రమత్తులో వున్నప్పుడు చేస్తున్న పనిపై ఏకాగ్రత లోపించడం, ముఖ్యమైన విషయాలను గుర్తుంచుకోలేకపోవడం జరుగుతుంటుంది. చురుగ్గా పనులను చేయలేకపోవడమే కాకుండా, రోజూ వుండే చిన్న చిన్న పనులను కూడా పూర్తిచేసుకోలేనంత బద్ధకంగా వుంటుంది. ఈ నిద్రమత్తుకు కారణం కేవలం కావలసినంత నిద్ర లేకపోవడమే కాదు, కొందరిలో నిద్ర సరిపోయినా కూడా ఈ నిద్రమత్తు ఆవహిస్తూ వుంటుంది. మెదడు తన విధులను కొన్ని కారణాలవల్ల తాత్కాలికంగా చురుగ్గా నిర్వహించలేకపోవడం వల్ల నిద్రమత్తుగా అనిపిస్తుంటుంది. అలసట, నిద్రమత్తు ఒకటేనని కొందరు అభిప్రాయపడుతుంటారు. కానీ ఇది నిజంకాదు. శారీరక శ్రమవలన అలసట కలిగితే నిద్రలేమి, మందుల వాడకం, వాతావరణ కాలుష్యం, ఇంట్లో సరైన వెంటిలేషన్ లేకపోవడం వంటి అనేక కారణాలవల్ల నిద్రమత్తు సంభవిస్తుంటుంది. వేడిగాలి కంటిలోని నీటిని ఆవిరి చేయడం వల్ల కంటిరెప్పలను పదే పదే ఆడించాల్సి వుంటుంది. దీంతో కంటి రెప్పలు బరువుగా అనిపించి నిద్రమత్తు అనే భావన మొదలవుతుంది.



బోర్‌గా అనిపించడం వల్ల కూడా నిద్రమత్తు కలిగే అవకాశముంది. డ్రగ్స్ వాడకందార్లలో ఈ నిద్రమత్తు తరచుగా వుంటుంది. లంచ్ టైంలో టాబ్లెట్లను మింగడం, ఆల్కహాల్ సేవనం వల్ల కూడా నిద్రమత్తు ఎక్కువగా వుంటుంది. ఒక్కోసారి అనారోగ్యం వలన కూడా నిద్రమత్తు కలిగే అవకాశం వుంది.

నిద్రమత్తుగా వున్న వ్యక్తికి జ్వరం, తలనొప్పి, మెడనరాలు నొప్పిగా అనిపించడం, శరీరం కంఫర్టబుల్‌గా ఫీలవకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే అది 'మెనింజైటిస్' అనే మెదడుకు సంబంధిత వ్యాధిగా గుర్తించవచ్చు. డయాబెటిస్ వ్యాధిని కూడా ఈ నిద్రమత్తు ద్వారా గుర్తించవచ్చు. రోజుల తరబడి నిద్రమత్తుగా అనిపించడం, విపరీతంగా దాహం వేయడం, తరచుగా మూత్ర విసర్జనకు వెళ్లడం వంటి లక్షణాలద్వారా డయాబెటిస్‌ను గుర్తించవచ్చు. కేన్సర్, ఎనిమియా, థైరాయిడ్ హార్మోన్ లోపం వంటి అనారోగ్యాల వలన కూడా నిద్రమత్తు కలుగుతుంది. కారణం ఏదయినా తరచుగా నిద్రమత్తుగా అనిపిస్తే తక్షణమే వైద్య చికిత్స తీసుకోవడం మంచిది.

అసలు నిద్రమత్తు కలగకుండా వుండాలంటే ఇంట్లో సరైన వెంటిలేషన్ వుండేలా చూసుకోవాలి. వీలైనంతగా ఎయిర్‌ను శ్వాసించాలి. ఆల్కహాల్ సేవనాన్ని మానివేయడం లేదా తగ్గించడం చేయాలి. ఏ పనీ లేకుండా బోర్‌గా వున్నప్పుడు చక్కని సంగీతాన్ని వింటే మెదడు చురుగ్గా మారుతుంది. కొన్ని మందులద్వారా కూడా నిద్రమత్తును దూరం చేసుకోవచ్చు. అయితే ఇది కేవలం వైద్యుల సూచన మేరకు మాత్రమే. నిద్రమత్తుగా అనిపించినప్పుడు చల్లని నీటితో ముఖం కడుక్కోవడం, సాఫ్ట్ డ్రింక్స్‌ను తీసుకోవడం వలన కూడా తాత్కాలికంగా దానికి దూరమవ్వచ్చు.

-లలితశ్రీ

వెళ్తున్నామనే అనుకుంటారు చూసేవాళ్లంతా. చీకటి పడ్డాక తిరుగుముఖం పడదాం. సడెన్‌గా మనక్కావాల్సిన ఇంట్లోకి జంప్ చేస్తాం. ఫినిష్! ఎవరూ చూడరు. అనుమానించరు'' ధైర్యం చెప్పాడు ప్రకాశం.

మాధవ్ అయోమయంగా చూసాడు. అతని భుజం తట్టి నవ్వుతూ కళ్లలోకి చూసాడు ప్రకాశం.

★★★

అనుకున్న ప్రకారం మర్నాడు పాండవుల మెట్టమీద చీకటి పడేవరకూ గడిపి తిరోముఖమయ్యారు మాధవ్, ప్రకాశం.

ఆ వీధిలోకి వస్తున్నకొద్దీ తెలియని భయం, వణుకు, బెరుకు చోటు చేసుకున్నాయి మాధవ్‌లో. అనీజీగా ఫీలయ్యాడు.

''అదిగో! ఆ పచ్చరంగు వేసిన డాబా ఇల్లు నువ్వు వెళ్లవలసిన కొంప. గేటుంటుంది. కానీ గేటు దగ్గర ఎవరూ ఉండరు. గుమ్మంలో మాత్రం ఆ అమ్మాయి పేరు వసంత వుంటుంది. ఆ అమ్మాయిని దాటుకుని గదిలోకి వెళ్లిపో. నీవెనకే వస్తుంది ఆమె. డబ్బిచ్చేయ్. తర్వాత అంతా ఆ అమ్మాయే నీకు నేర్పుతుంది'' వివరించాడు ప్రకాశం.

''అదేమిటి, నువ్వు నాతో కూడా రావా?'' అడిగాడు మాధవ్ ఆశ్చర్యంగా.

''ఆ ఇంట్లో మరి వేరే అమ్మాయిల్లేరు. నువ్వొచ్చే వరకూ నాకు బోర్. ఈలోపల నేను పాత ఖాతా చూసుకు వస్తాను. ఆ పక్క ఇల్లే. నువ్వు బయటకు వచ్చేసరికి రోడ్డుమీద సిద్ధంగా వుంటాను'' అన్నాడు ప్రకాశం.

ఇద్దరూ పక్కపక్కనే నడుస్తూ పచ్చడాబా చేరుకున్నారు.

''వెళ్ళు, అదిగో గుమ్మంలోనే నిల్చుని వుంది వసంత. ఊ...వెళ్ళు'' అటూ గుసగుసగా చెప్పి గెంటినంత పని చేసాడు ప్రకాశం.

చటుక్కున మెట్లెక్కి గేటు తోసి లోపలకు ప్రవేశించాడు మాధవ్. నిలువెల్లా వణికిపోతూ చలి జ్వరం వచ్చినవాడిలా ఉన్నాడు. ఏదో మొండి ధైర్యం, తెగింపు అతనిలో చోటు చేసుకున్నాయి.

''ఎవరు కావాలి?'' ఏదో బొంగురు గొంతు వినిపించి అదిరిపడి చూసాడు మాధవ్. ఎవరో ముసలామె. ప్రకాశం ఈమె గురించి చెప్పలేదే?

''వసంత కావాలి?'' అన్నాడు నంగినంగిగా.

''లోపలకు వెళ్ళు'' అందా ముసలామె.

అంతదాకా గుమ్మం దగ్గరే నిల్చున్న ఆ అమ్మాయి ఎప్పుడు లోపలకు వెళ్లిపోయిందో మాధవ్ గమనించలేదు. రెండంగల్లో గుమ్మందాటి లోపలకు వెళ్లాడు.

ఆ అమ్మాయి ఎదురొస్తోంది.

''ఎవరు కావాలి?'' అన్నది మెత్తటి గొంతుతో. నాలుక తడారిపోయింది మాధవ్‌కి.

''నువ్వే! ఇదిగో'' అంటూ జేబులోనుండి డబ్బు తీసి వణికే చేతితో ఆమె కందించాడు మాధవ్.

ఆమె ఆ డబ్బు అందుకోలేదు. ఒకసారి పరీక్షగా మాధవ్ కళ్లల్లోకి చూసి ''నాతోరా'' అంటూ మరోగదిలోకి తీసుకువెళ్లింది.

మాధవ్‌కంతా గాబరాగా వుంది. ఆ అనుభవం మాటలా వున్నా ముందు టెన్షన్‌తో నరాలు పగిలిపోయేలా వుంది పరిస్థితి. ఆమె వెనుకనే లోపలకు వెళ్లాడు.

గదిలో మంచి సువాసనగల అగరొత్తుల పరిమళం నాసికాపుటాలకు సోకింది. గది చాలా సాదాసీదాగా వుంది. అయినా నీటుగా అలంకరించబడి వుంది. ఓ పట్టెమంచం, దానిమీద పరుపు, పరుపుమీద మల్లెపూవులాంటి తెల్లటి దుప్పటి పరచి ఉన్నాయి. మంచం పక్కనే రెండు వైర్ ఫ్రేం కుర్చీలు ఉన్నాయి.

ఓదాంట్లో ఆమె కూర్చుని ''ఇలా వచ్చి కూర్చో'' అన్నది.

మాధవ్ సందిగ్ధంగా కూచుంటూ ''ఇదిగో ఇరవై'' అంటూ గుప్పెట్లో నలిగిపోతున్న రెండు పదిరూపాయల నోట్లు ఆమెకందించాడు.

## తాంబూలం.. నిత్య తాంబూలమే!

తమలపాకు, వక్క, సున్నం, ఇతర సుగంధ ద్రవ్యాలతో కలిపి ఏర్పడే తాంబూలం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో, శుభకార్యాలలో విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకుంది. భోజనం ముగిసిన తర్వాత తాంబూలం ఆరగించటం నేటికి సర్వత్రా కన్పిస్తుంది. తాంబూలాన్ని ఆరగించని వారు ఉండరంటే అతిశయోక్తి లేదు. అధరాలకు సహజమైన అరుణిమను సంతరింపచేయటంలో లిప్‌స్టిక్‌లు కూడా దీనిముందు దిగదుడుపే! తాంబూలం చరిత్రను ఒకసారి సింహావలోకనం చేసుకుంటే ప్రాచీనమైన దాని విశిష్టత అవగతమవుతుంది. క్రీ.శ. 2వ శతాబ్దానికి చెందిన సుశ్రుతుడు తన గ్రంథాలలో 'కాస్త వగరుగా, వేడిగా, తియ్యగా, సుగంధ భరితంగా, సున్నంతో కలిసి ఏర్పడే తాంబూలం ఆరగించటం వల్ల మృత్యువు త్వరగా దరిచేరకుండా వుండటమే కాకుండా సువాసన భరితమైన శ్వాసతో ఎర్రని పెదవులను కల్గి వుంటారు' అని వివరించాడు. 12వ శతాబ్దానికి చెందిన నారాయణుడు కూడా తన 'హితోపదేశం'లో ఈ విషయాన్నే పేర్కొన్నాడు. విజయనగర రాజుల పరిపాలనా కాలం (1443)లోని పర్షియన్ యాత్రికుడైన అబ్దుల్ రజాక్ తాంబూల సేవనం వల్ల జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేయుటమేగాక, ఆకలి, ఉత్సాహం సమపాళ్ళలో వుండి దంతాలు బలంగా వుంటాయని పేర్కొన్నాడు.



భారత స్త్రీకి తోడుగా శుభకార్యాలలో తప్పనిసరిగా తాంబూలం వుంటుంది. హిందూ గ్రంథాల ప్రకారం తాంబూలాన్ని ఒక భోగంగా కూడా గుర్తించారు. మనలో చాలామంది వక్క బ్రహ్మకు, తమలపాకులు శ్రీమహావిష్ణువుకు, సున్నం పరమశివునికి ప్రతీకగా భావిస్తారు. అందుకే ఏ శుభకార్యం జరిగినా కొబ్బరికాయ, పుష్పాలతో పాటు దానికి త్రిమూర్తులు సాక్ష్యంగా తాంబూలాన్ని కూడా ఉంచుతారు.

మొఘల్ కాలంలో తాంబూలపు ప్రాధాన్యత రాజకీయపరంగా కూడా వుంది. వారి కాలంలో శత్రురాజులతో స్నేహ పూర్వకంగా ఉండదలిస్తే తాంబూలం వారి నుంచి తీసుకునే వారు. కొన్ని శతాబ్దాల క్రితం బర్మాలో సామూహిక వివాహాలు తాంబూలం సాక్షిగా జరిగేవి. దీనికై నిర్ణీత ప్రదేశంలో వరులంతా చేరేవారు. స్త్రీలు తమలపాకు పెట్టెలతో అక్కడికి వచ్చి తాంబూలం తయారుచేసి తమకు నచ్చిన మగడికి తినిపించేవారు. దాంతో అతడు ఆమెని చేపట్టేవాడు.



మనదేశంలో తమలపాకు తోటలు విస్తృతంగా సాగుచేస్తున్నారు. వీటిలో ఎన్నో రకాలున్నప్పటికీ దేశీ, కలకత్తా, బనారశి ఆకులు ఖ్యాతిగాంచాయి. నిత్యం తాంబూలం వేసుకునేవారు తమ దగ్గర తాంబూలపు పెట్టెను ఉంచుకుంటారు. ప్రపంచ జనాభాలో పదో వంతు నిత్యం తాంబూలం తింటారని పరిశోధకులు చెప్తున్నారు. తరాలు మారినా తాంబూల వాడకం పెరుగుతుందే గాని, తగ్గకపోవడం ఓ విశేషం.

—సూదా శివరామకృష్ణ

''నీ దగ్గరే వుంచు. ఇప్పుడు చెప్పు నువ్వెందుకొచ్చావో?'' అన్నదా అమ్మాయి ఇంటరాగేట్ చేసే పోలీస్ ఆఫీసర్‌లా.

మాధవ్ గొంతు బొంగురుపోయింది.

ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని ప్రకాశం చెప్పలేదే!

''ఎందుకేంటి? నీ దగ్గరకు మగాళ్ళు ఎందుకొస్తారు?'' అన్నాడు మాధవ్ ధైర్యాన్ని కూడగట్టుకుని.

ఆమె ఫక్కున నవ్వింది.

''అబ్బో! గొప్ప మగాడివే! ఇదే మొదటిసారనుకుంటాను ఇలాంటి చోటుకి రావడం?'' అన్నది..

'అరె ఎలా కనిపెట్టేసింది?'' అనుకుంటూ అవునని తలూపాడు.

''చదువుకుంటున్నావా?''

మళ్ళీ తలూపాడు.

''ఏ క్లాసు?''

''ఇంటర్.''

''చదువుకునే అబ్బాయివి, ఇలాంటి చోటుకు రావచ్చా?''

త్రుళ్ళిపడి చూసాడు మాధవ్ ఆమెవంక.

''ప్రకాశం పంపించాడు కదూ నిన్ను?''

పక్కలో బాంబు పడ్డట్టు అదిరిపడి చూసాడు.

''నాకు తెలుసు. మీరిద్దరూ కలసి రావడం చూశాన్నేను. నువ్వు చూడబోతే బుద్ధిమంతుడిలా వున్నావు. అలాంటి చెడ్డవాడితో ఎందుకు స్నేహం చేశావు?''

''ప్రకాశం మంచివాడే!''

ఆమె చిన్నగా నవ్వి ''అతనెంత మంచివాడో ఈ వీధిలోని అమ్మాయిలందరికీ తెలుసు. చూడు బాబూ నీ పేరేమిటి?'' అడిగింది.

ఆమె తనని మరీ చంటిపిల్లాడిలా చేసి మాట్లాడడం చిన్నతనమనిపించింది మాధవ్‌కి. అయినా పేరు చెప్పాడు.


''బాబూ! నీకన్నా నేను కనీసం రెండు మూడేళ్ళు పెద్దదాన్నని నీకు తెలుసా?''

''ఏమో నాకెలా తెలుసు?''

''నాకు తెలుసు. చూడు బాబూ. నిన్ను చూస్తుంటే మా తమ్ముడ్ని చూసినట్టుందే తప్ప నాతో సుఖపడాలని వచ్చిన మగ వెధవలా అనిపించడంలేదు. నువ్వు కోరివచ్చిన సుఖం వెనుక ఎంత ఘోరమైన నరకం, ప్రమాదం పొంచి వున్నాయో నీకు తెలుసా?''

తల అడ్డంగా తిప్పాడు మాధవ్.

''నా దగ్గరే కాదు, నాలాంటి వేశ్యలందరి దగ్గరా జీవితాన్ని నరకప్రాయం చేసి బతికున్నన్నాళ్ళు కొరుక్కుతినే భయంకరమైన రోగాలుంటాయి. అన్నెం




పున్నెం ఎరుగని నీలాంటి అమాయకులు క్షణికమైన సుఖానికి ఆశపడి రోగాలను కొనుక్కుని జీవితాంతం చస్తూ బ్రతుకుతారు. అంతేకాదు, చదువుకోవలసిన బంగారు ప్రాయంలో ఇలా చిల్లర మల్లర అనుభవాలకు ఎగబడి భవిష్యత్తును చీకటి చేసుకుంటారు. ప్రస్తుతం ప్రాణాంతక రోగమైన ఎయిడ్స్ నూటికి తొంభైమంది వేశ్యలకుంది. మిగతా సుఖరోగాలకు మందుందిగానీ ఎయిడ్స్ సోకితే మరణమే మందు. నువ్వలాంటి జీవితాన్ని కోరుకుంటున్నావా?'' ఆగి అతని కళ్లల్లోకి చూసిందామె.

''ఊహూ! నేను ఇంజనీరు కావాలనుకుంటున్నాను. అందుకు కృషి చేస్తాను. తప్పక ఇంజనీరునవుతా!''

''చాలా గొప్ప ఆలోచన, మంచి లక్ష్యం. నువ్వు రోగిష్టి వాడవైపోతే చదవగలవా? నీ కల నిజం చేసుకోగలవా? ఎయిడ్స్ సోకితే అసలు బతికి వుంటావా? ఆలోచించు!''

మాధవ్ విస్తుపోయి చూసాడామెవంక. ఆ జబ్బు పేరు వింటుంటే వెన్నులో చలి పుట్టి ఒళ్ళు జలదరించింది.

''చూడు బాబూ! నువ్విచ్చే ఈ ఇరవై రూపాయలు నేను వాడే ఒక సెంటు బుడ్డికి చాలదు. అప్పటితో ఆ డబ్బు ఖర్చయిపోతుంది. కానీ జీవితాంతం నిన్ను నీడలా వెన్నంటే రోగం, జీవితాన్ని నాశనం చేసే రోగం నీకంటుకుంటుంది. నీ జీవితంతోపాటు, నువ్వు భవిష్యత్తులో పెళ్ళాడబోయే అమాయకురాలైన ఆడపిల్ల జీవితం కూడా నాశనమైపోతుంది. మీకు పుట్టబోయే పిల్లలు కూడా ఆ రోగాలు సోకి వాళ్ళు పుట్టుగుడ్డిగానో, కుంటివాళ్లగానో, ఎయిడ్స్ రోగులుగానో పుడతారు.''




''వద్దు..వద్దు. ఇంకేం చెప్పొద్దు. వినలేను'' చెవులు మూసుకున్నాడు మాధవ్.

ఆ అమ్మాయి చెప్పుకుపోతోంది.

''ఇక్కడికొచ్చేముందు ఇవన్నీ ఆలోచించుకుని వుండవు. ప్రకాశంలాంటి వాళ్ళు ఈ సమాజానికి చీడపురుగుల్లాంటి వాళ్ళు బాబూ. వాళ్ళు నాశనమవుతూ నీలాంటి అమాయకుల్ని, బుద్ధిమంతుల్ని నాశనం చేస్తారు. వాళ్ళ భవిష్యత్తులో నిప్పులు పోస్తారు. నీలాంటి అన్నెం పున్నెం ఎరగని కుర్రాళ్ళు వాడు చెప్పే కల్లబొల్లి కబుర్లు నిజమేనని నమ్మి దీపాన్ని చేరబోయి మాడిపోయే దీపం పురుగుల్లా నాశమైపోతారు. ఇంకెప్పుడూ ఇలాంటి చోటుకు రావద్దు బాబూ. బాగా చదువుకుని ఇంజనీరువుకా'' అన్నదామె మాధవ్ భుజంమీద ఆప్యాయంగా తట్టి.

ఆ చెయ్యి కళ్లకద్దుకుని ''నా స్వంత అక్కకన్నా ఎంతో ఇదిగా నా భవిష్యత్తును కోరి ఎన్నో నిజాలు చెప్పి నా కళ్ళు తెరిపించావు. నాకు బుద్ధొచ్చింది. నా భార్యను తప్ప మరో ఆడదాన్ని ముట్టుకోనని నీకు ప్రమాణం చేసి చెబుతున్నాను. నేను ఇంజనీరునయ్యాక మళ్లీ నీకు కనిపిస్తాను'' అంటూ లేచి నిల్చున్నాడు మాధవ్.

ఆమె కళ్లల్లో ఆనందభాష్పాలు.

మాధవ్ గుమ్మం దాటి చీకట్లో కలిసిపోయాడు.

''ఏంటీ ఇంతసేపూ బేరం చేసి ఆ కుర్రాణ్ణి వూరికే పంపేసేవేంటి? డబ్బు తీయ్'' అంటూ గద్దించింది ముసలామె-వేశ్యమాత!

''నీక్కావాలంటే మరో పది బేరాలు చేసి సంపాదించి ఇస్తానుగానీ నన్నిలా వదిలెయ్యి. నీకు నమస్కారం'' అంటూ విసురుగా లోనికి వెళ్లిపోయింది.

వేగంగా వెళ్లిపోతున్న మాధవ్ వంక బయట నిల్చుని వున్న ప్రకాశం విస్తుపోయి చూస్తున్నాడు.

తనతో మాట్లాడకపోతే పోనీ, కనీసం తను అక్కడ నిల్చునివున్నట్లు గమనించి కూడా తన ముఖం చూడడం ఇష్టంలేనట్టు మాధవ్ వేగంగా ఎందుకు వెళ్లిపోతున్నాడో అతనికర్థం కాలేదు.

అప్పటితో మాధవ్ తన స్నేహానికి శాశ్వతంగా గుడ్‌బై చెప్పేశాడనిగానీ, తన ముఖం ఈ జన్మలో చూడకూడదనుకుంటున్నాడనిగానీ ప్రకాశానికి తెలీదు.

★